**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 14.11.2015
విజయవాడ

# అక్రమ అరెస్టులకు సిపిఐ(యం) ఖండన

మచిలీపట్నం పోర్టు పేరిట బలవంతపు భూసేకరణ చేయరాదంటూ ఆందోళన చేస్తున్న రైతులు, ప్రజాప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అరెస్టు చేసినవారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

మచిలీపట్నం పోర్టు పేరున ప్రభుత్వం భూ సేకరణ చేస్తే తాము వీధుల పాలౌతామని రైతులు, స్థానక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రకరకాల రూపాలలో ఆందోళన చేస్తున్నారు. అందులో భాగంగా కృష్ణాజిల్లా పోట్లపాలెం గ్రామంలో "మీ ఇంటికి – మీభూమి" గ్రామ సభ వద్ద ఈ రోజు రైతులు నిరసన వ్యక్తం చేశారు. దాంతో ఆ గ్రామ ఎం.పి.టి.సి నాగబాబు, రైతు త్రిమూర్తులు, సిపిఐ(యం) నాయకులు రవి, జయరాజు, కొల్లాటి శీనులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వ నిర్బంధ చర్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి